BOOK POST- PRINTED MATTER

Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly

e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 9 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 జనవరి 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

*ప్రియులారా!*

మానవ చరిత్రలో ఉన్నతంగా జీవించినవారికి అనేక రకాల బిరుదులిచ్చి సత్కరించుట ఆనవాయితీ. ఒకసారి ఇవ్వబడిన తరువాత ఇంకొక సారి ఎవరికీ ఇవ్వలేనిది, ఇవ్వలేనటువంటిదైన అద్వితీయ బిరుదే 'శకపురుషుడు'. అట్టి శకపురుషుడైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ అనేకులకు ప్రకటించే భాగ్యం క్రైస్తవులైన వారికి దక్కుట దైవ సంకల్పమని మనం భావించాలి. అది దేవుని ఉచిత కృప మాత్రమే. దాన్ని మనం ఉచితంగానే పొందితిమి.

మానవ చరిత్రను వ్రాయాలంటే ఆయన శకాన్ని బట్టి వ్రాయుట ప్రపంచమంతా తెలును. ఆయన కంటే ముందు, ఆయన తరువాత జీవించిన వారిలో లోక ప్రసిద్ధులున్ననూ ఎవరికీరాని ఘనత ఆయనకే కలుగుటకు కారణమేంటి అని ఆలోచిస్తే లోకుల కన్నులకు అది ఆశ్చర్యంగా కన్పడొచ్చు. జవాబు దొరకని ప్రశ్నగానే ఉండొచ్చు. మనమైతే దేవుడు తన పరిశుద్ధ గ్రంథమైన బైబిలు నందు వ్రాయించి, ఆయనను అందరికంటే అధికంగా హెచ్చించి, అట్టి అధికారం ఇచ్చినట్లు లేఖనాలు స్పష్టపరుచుట సుళువుగా గ్రహించగలం. యేసుక్రీస్తు అంతగా ఈ ప్రపంచాధిపత్యం సాధించుటకు కారణం పరలోకపు తండ్రి మరియు సృష్టికారకుడైన దేవుడేనన్నది మనకున్న బలమైన నమ్మకం.

ప్రపంచాధిపత్యానికై యేసుక్రీస్తు యుద్ధాలు చేయలేదు. రక్తపాతాలు సృష్టించలేదు. లోక ప్రసిద్ధిచెందిన వ్యాపారవేత్తగా గాని, మహారాజుల కుటుంబంలో గాని జన్మించలేదు. <u>సామాన్యునిగా జన్మించారు. అసామాన్యునిగా జీవించారు.</u> దైవత్వం యొక్క సర్వ పరిపూర్ణతను మానవునిగా తనలో చూపించారు. ఈ

2లో...

ఇంకెప్పుడు ప్రశ్నిస్తావ్! (ఎడిటోరియల్) 3లో...
దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం
'స్వేచ్ఛ' సభలు 4లో...
క్రీస్తు దీవెన పండుగలు
ప్రభువు పరిచర్యలో లవ్.ఎన్.కేర్ 5లో...
రెవ. పిరిడిపాల్ ఆధ్వర్యంలో గజపతినగరం 'పాస్టర్స్ ఫ్యామిలీ ఫెలోషిప్' 6లో...
'దేవుని జ్ఞానం' 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా' 7లో...
నాయకులకే ప్రవచనాలు చెప్పిన బ్రదర్ హ్యారీగోమ్స్ 8లో...
బేతేలు అసెంబ్లీ నూతన సంవత్సర వేడుక




పరిస్థితి. అనూహ్య రీతిన ముఖ్యమంత్రైన అపార అనుభవశాలి కె. రోశయ్య. ఆయన మనస్సులోన







*క్రీ.శ. 2009లో రాజకీయంగా పాలనాపరంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయింది. మహా నాయకుడుగా అందరిచే కీర్తించబడిన వైయస్సార్ మనకిక లేరన్నది జీర్ణించుకోలేని పరిస్థితి. అనూహ్య రీతిన ముఖ్యమంత్రైన అపార అనుభవశాలి కె. రోశయ్య. ఆయన మనస్సులోనూ పెద్దవారే. రాష్ట్రం వీడిపోవాలన్న ఉద్యమాలు ఓవైపు, కలిసుండాలన్న ఉద్యమాలు మరోవైపు. అందుకోసమే అన్నట్లు సమ్మెలు,బంధులు, దౌర్జన్యకాండలు తద్వారా ప్రజలకు ఇక్కట్లు. జరిగిన నష్టాన్ని భరిస్తున్నాం. నాయకులందరు ప్రజాసంక్షేమం కొరకు పాటు పడాలి. తమను ఎన్నుకొన్న ప్రజాభీష్టాన్ని నెరవేర్చాలన్న గురి కలిగుండాలి. అంతకుమించి ప్రజలేం కోరట్లే! ఈ విషయమై క్రైస్తవులు ఆరాధనా మందిరాల్లోను, కుటుంబ ప్రార్థనల్లోనూ గుర్తుంచుకొని మరి ప్రార్థించాలని వేడుతున్నాం. రాష్ట్రం సుభిక్షతా మనకాశీర్వాదమే. అదే ఇతరులకు మార్గదర్శకం కావాలి. అందుకు మనవంతు ప్రయత్నం మనం చేద్దాం! ప్రభువట్టి దీవెన మన పాలకులకు తద్వారా రాష్ట్రానికి దయచేయును గాక! -ఆమెన్ (అలాగున జరుగునుగాక) -ఎడిటర్*






## అమెరికా పర్యాటక వీసా ఇకపై సులువు!

అమెరికా వెళ్లాలనుకునే మన దేశ పర్యాటకులకు వీసాలు ఆ ప్రభుత్వం సులభతరం చేయనుంది. 5 దరఖాస్తుల పాత విధానానికి స్వస్తి చెప్పనుంది. ఇకపై ఒక్క దరఖాస్తుతోనే కుటుంబ సభ్యులు యావత్తు అమెరికా పర్యటక వీసా పొందొచ్చు. ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 19 నుంచి దరఖాస్తులు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారట. ఈ విషయం హైద్రాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ అధికారులు తెలియజేసారు. మునుపటి నెలల్లో సుమారు 77వేల మందిని ఇంటర్వ్యూ చేసామని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అమెరికన్లకు ప్రభుత్వం భద్రత కల్పించాలని కూడా తెలిపారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

# శకపురుషుడు



✶ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

లోకాన్ని తన ప్రేమతత్వంతో జయించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు, మరెప్పటికైనను అనేకమైన 'మానవ మనస్సు'లను జయిస్తూనే ఉంటారు. అది ఎవరూ అపలేని ప్రభంజనం.

ఈ ప్రపంచం అంతమయ్యే వరకూ ఆయన ప్రేమసామ్రాజ్యం విస్తరిస్తూనే ఉంటుంది. ఈ గెలుపు ఆయన లోకంలో జరిగే ఎటువంటి ఎలక్షన్లలో సాధించినది కాదు. అలా ఎలక్షనేగాని శకపురుషుడు బిరుదుకై పెడితే ఈ లోకం మత యుద్ధాలతో ఎప్పుడో అంతమయ్యేదేమో! లోకంలో అనేక మతాలు, ఒకరంటే ఒకరికి పడదు. అలాగే ఏ రెండు దేశాల అభిప్రాయాలు ఏకీభవించవు. ఐక్యరాజ్యసమితి ఉంది, కాని దేశాల మధ్య ఐక్యత కొరవడుతోందన్నది మనకు తెలిసిన నిజం.

ఐక్యత లేని దేశాలు గల ఈ ప్రపంచం యేసు క్రీస్తును గాని, మరెవ్వరినైనా గాని ఎలక్షను ద్వారా శాంతియుతంగా శకపురుషునిగా ఎన్నుకొనుట అసాధ్యమన్నది ఎంతైనా నమ్మదగిందే. అందులో ఎటువంటి సందేహమక్కరలేదు. శకపురుషునిగా కొన్ని దేశాలు ఒకరిని, మరికొన్ని దేశాలు ఇంకొకరిని ఎన్నుకోవాలంటూ కోరుట సహజం. అందుకు అవసరమైతే యుద్ధాలు చేసేందుకైనా వెనుకాడవన్నదీ నమ్మదగిందే! అందువల్ల ఏ ఒక్కరిని శకపురుషునిగా ప్రపంచమంతా ఒప్పుకోవన్నది నిజం కాదంటరా? ఇది ఎవరూ కాదన లేని జగమెరిగిన నిజమని నాకన్పిస్తుంది. కాబట్టి యేసుక్రీస్తు శకపురుషుడుగా కీర్తించబడుటకు కారకుడు సర్వలోకానికి తండ్రియైన పరలోకపు దేవుడని బైబిలు చదివి గ్రహించిన క్రైస్తవులు గ్రహించగలరు. దేవుడిచ్చిన వాగ్దానాలు యేసుక్రీస్తులో నెరవేరుట బైబిలు చదివిన వారికి స్పష్టంగా తెలుస్తాయి. ఆయన గురించి బైబిలు ఇస్తున్న సాక్ష్యమేంటో చూడండి.

**★ క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానంగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొన లేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతీవాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతీవాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతీ నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.**

**లోకోక్తులు**

- ❁ నిజమైన వీరుడంటే యుద్ధంలో గెలిచిన వాడు కాదు, పేదల కోసం, నిస్సహాయుల కోసం పోరాడేవాడే.
- ❁ నీ తప్పుల్ని ఇంకొకరు ప్రచారం చేయాల్సిన అవసరం లేదు.







## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ****** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116






క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 9 1-15 జనవరి, 2010

★ ★ ★

# ఇంకెప్పుడు ప్రశ్నిస్తావ్!

ప్రశ్నించనివారు కొత్త విషయాలను ఎరగలేరు. అనేక సందర్భాల్లో మనం ఇతరుల్ని, ఇతరులు మనల్ని ప్రశ్నించు సందర్భాలెన్నో ఏర్పడుతుంటాయి. ప్రశ్న అన్నది విషయపరిజ్ఞానాన్ని ఎరుగుటకు, తద్వారా మనము మన కుటుంబం పరిపక్వత చెంది ఓ మంచి పౌరులంగా మారుటకు ఉపకరిస్తుంది. మన ఎదుట జరిగే తప్పులను సరిచేసేందుకు ప్రశ్న ఉపకరిస్తుంది. అంతేగాక మన ఔచిత్యానికి ఎవరివల్లైనా భంగం కలుగకుండా అడ్డుకొనేందుకూ ఉపకరిస్తుంది. మన ప్రభువైన యేసుక్రీస్తు కూడా సమాజాన్ని ప్రశ్నిస్తూ మనకు మాదిరి చూపినవారే సుమా! బైబిల్లో ఆయన చిన్నప్పుడే శాస్త్రుల మధ్య కూర్చుండి ప్రశ్నించినట్లు చూడగలం. ఆ ప్రశ్నలవల్ల ధర్మశాస్త్రం వారి మధ్య ఎంతగా చర్చించబడిందో ఆలోచించండి! అలాగే తన్ను గూర్చి లోకుల అభిప్రాయమేంటని కూడా శిష్యుల్ని ప్రభువు ప్రశ్నించారు. నాలో ఏ పాపముందని నాటి సమాజాన్ని ప్రశ్నించారు. అలాగే తన్ను అనవసరంగా కొడుతున్న సైనికున్ని ఏ కారణంచే కొడుతున్నావనీ ప్రశ్నించారు. ఇట్టి ప్రశ్నలు అందరి బ్రతుకుల్లో తప్పక ఉండాలి. లేకపోతే జీవితం గుర్తింపులేనిదై పోతుందమోనన్న భయం కలిగుండుట శ్రేయస్కరం. యేసు శాస్త్రులమధ్య వేసిన ప్రశ్న దేవుని గ్రంథాన్ని పరిశోధించునట్లు అందర్నీ ప్రేరేపిస్తుంది. ఇంకో ప్రశ్న ప్రజల్లో తన్ను గూర్చి ఏమనుకుంటున్నారో ఎప్పటికప్పుడు గమనించుకొన్న వారు అప్పుడు మరియు భవిష్యత్తులో కూడా గౌరవించబడుదురన్న దానికి నిదర్శనంగా కన్పడుతుందన్నది గుర్తించాలి. అలాగే తాను జీవిస్తున్న సమాజం మధ్య యేసు నిర్భయంగా నిలచి నాలో ఏ పాపముందని ప్రశ్నించారు. తద్వారా సమాజానికి తన ఔన్నత్యాన్ని గుర్తుచేసారంటే ఎవ్వరు కాదనగలరు. శిలువ ప్రయాణంలో తన్ను కొడుతున్న సైనికున్నే ప్రశ్నించే ధైర్యం ఆలోచింపజేయాలందరిని. ఎందుకంటే ఒక చెంపను కొడితే రెండవ చెంప చూపమన్నదీ యేసే. అదే యేసు ఇక్కడ ఎందుకు కొడుతున్నావని ప్రశ్నించారు. అవును మరి, దేవుని కార్యాలు చేయునప్పుడు రెండోచెంప కూడా కొట్టువారికి చూపొచ్చు గానీ మనలో తప్పులేనప్పుడు కాదని గ్రహించాలి. అందుకే యేసు ఆ సైనికున్ని ప్రశ్నించి నివారించారు. ఇవి మన జీవితాల్లో తప్పక కన్పడాలి. అపుడే మనం క్రీస్తు వారముగా బహుగా ఫలించగలం. మన ప్రభువైన యేసుక్రీస్తు వారివలే మనుష్యులు తమ జీవితయాత్ర ముగిసే లోపునే సమాజానికి ఆయా ప్రశ్నలు సంధించ గలిగే వారిగా ఉండాలి. తద్వారానే మన బ్రతుకులు క్రీస్తులో ఎంతో ఉన్నతంగా లోకానికి కన్పడతాయన్నది నిర్వివాదాంశం. ప్రశ్నించకపోతే.... మరణాంతరం క్రీస్తున్యాయపీఠం ఎదుట నిలుచునపుడు ఆయన 'ఇంకెప్పుడు ప్రశ్నిస్తావ్!' అని అడగొచ్చు. అక్కడకెళ్లిన తర్వాత ఇక్కడికొచ్చే అవకాశమే లేదు. ప్రశ్నించే అవకాశం అంతకన్నా లేదు. జాగ్రత్త సుమా!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 61

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం " శీర్షిక ముఖ్యోద్దేశము.



- వై.ఎల్. రవిరాజు

## ★ దేవుడు అవయవములలో ప్రతిదానిని 'తన చిత్త ప్రకారము' శరీరములో నుంచెను

భూమ్మీద నరులు పుట్టడం చనిపోవడం అనేది సర్వసాధారణ విషయమేనని అనేకులు తలుస్తారు! కాని అసలు ఎందుకు పుట్టాలి, ఎందుకు చనిపోవాలి అని ఒకసారి కూడా ఆలోచించరు. అలా ఆలోచించి ఎవరినైనా ఎందుకు పుడుతున్నాం, ఎందుకు చనిపోతున్నాం అని అడిగితే దానికి జవాబు చెప్పటానికి అనేక విధాలుగా ఇబ్బందిపడిపోతుంటారు. కొందరైతే మనిషిగా పుట్టడం ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో అని చెబితే, మరికొందరు ప్రకృతిని అనుభవించడానికని, ఇంకొందరు ఏం చెప్పాలో తెలియక సతమతమైపోతుంటారు. అంతే గాని సరియైన జవాబు మాత్రం చెప్పలేరు. దానిని కారణం వారికి జనన మరణ విషయాలపై అవగాహనలోపమేనని భావించాలి. దీని విషయమై ఎన్నో పరిశోధనలు ప్రతిపాదనలు చేస్తూ శాస్త్రవేత్తలు తమ బిజీలో వారున్నారు. వీరికి కూడా కొంతే తెలుసని అసలు మనిషి పుట్టక వెనుకగల రహస్యం తెలియదని మనం సులువుగా గ్రహించగలం. పుట్టడం విషయంలో ఎంతోకొంత తెలుసుకుంటున్నా మరణించిన తరువాత విషయాలు ఎవరికీ తెలియవన్నది జగమెరిగిన సత్యమే. విద్యాభ్యాసంలో కూడా అతి ప్రాముఖ్యమైన ఈ రెండు విషయాలను ప్రక్కన పెట్టి, పుట్టిన ప్పటినుండి చనిపోయేంతవరకు ఆయా వ్యక్తుల జీవిత విషయాలను గూర్చి బోధించుట మనకు తెలిసిందే. సుమారు ఈ 100 ఏళ్ల లోపు జీవితాన్ని ఎలా జీవించాలో బోధిస్తున్నారు. చనిపోయిన తరువాత బ్రతుకుందని బైబిలు చెబుతున్న బోధను ఎందరు అంగీకరిస్తారు? ఆలోచించాలి. బ్రతికున్నంత వరకు సుఖసంతోషాలతో ఉన్నామా లేమా అని బేరీజు వేస్తారే తప్ప భూమ్మీదకి మనం ఎందుకు వచ్చాం అని ఆలోచించరు. జీవితాలను ఎలా మలుచుకుంటే సంతోషంగా ఉంటామోనన్నది ఆలోచించువారే అధికం. మన పిల్లలు పుట్టినప్పుడు ఎంతో సంబరపడిపోతాం. అప్పటివరకు తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువు భూమ్మీదకు వచ్చిన తర్వాత మాత్రమే శ్వాస తీసుకోవడం అలవర్చుకుంటుంది. పుట్టే క్షణానికి ముందు గర్భంలో ఎలా శ్వాసిస్తుందో సంపూర్ణంగా మనకు తెలుసా అంటే అనుమానమే! గాని బిడ్డ గర్భంలో కూడా జీవించి ఉంటుందన్నది నమ్మాలి. ఎందుకంటే అప్పటి వరకు తల్లి గర్భంలో ఉన్న ఆ శిశువు తల్లి తీసుకున్న జాగ్రత్తలను బట్టి జీవిస్తుందట. అప్పటివరకు శ్వాసతో పనిలేని ఆ శిశువు భూమిమీదకు రాగానే శ్వాస తీసుకోవాలనే సమాచారం మెదడుకు చేరుతుందని, తర్వాత శ్వాసకు సంబంధించిన అవయావలు పనిచేస్తాయని, ఇవన్నీ జరిగేది కేవలం సేకన్ల వ్యవధిలోనే అని శాస్త్రవేత్తలు చెప్తారు. ఆ శిశువులో ఇన్ని మార్పులు జరుగుతుంటే మనం మాత్రం ఈ అవయవం అచ్చం నాలానే ఉందని చెప్పు కుంటూ సంతోషపడిపోతుంటాం. అది మంచిదే. ఎందుకంటే అప్పటి పరిస్థితి అటువంటింది. నాకంటూ ఒక బిడ్డ ఉందని ఆనందం. గాని ఆ శిశువు తల్లిని గుర్తించడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? సుమారు నాలుగు నెలలు పడుతుందట. అప్పటి వరకు శిశువుకు స్పష్టంగా కన్పడదని చెప్తున్నారు శాస్త్రవేత్తలు. దానిక్కారణం శిశువు కంటిలో ఉండే కణాలు అభివృద్ధి చెందకపోవడమేనట. అవి క్రమేపీ పరిపక్వత చెందడానికి సుమారు నాలుగు నెలలు పడుతుందట. ఒక్క కంటికే కాదు శరీరంలో ఉన్న అన్ని అవయువాలు పరిపక్వత చెందడానికి కొంత సమయం పడుతుందట. ఆ శిశువులో ఇన్ని మార్పులు జరుగుతున్నట్లు మనం ఎరుగుతామా? ఎరుగలేమనే చెప్పాలి. ఇదంతా శిశువు భూమిమీదకి వచ్చినప్పుడు జరిగే ప్రక్రియ మాత్రమే. మరి భూమి మీదకి రాకముందు (తల్లి గర్భంలోఉన్నప్పుడు) బిడ్డ ఎలా ఉంది అని మనం స్కానింగ్‌లో చూస్తూ తెలుసుకుంటున్నాం. కాని పిండానికి అవయవాలెలా ఏర్పడుతున్నాయో, ఎలా అభివృద్ధి చెందుతున్నాయో అందుకు గల కారణమేంటో స్పష్టంగా ఎవరూ చెప్పలేరు. మనకైతే దేవుడు తన అద్వితీయ గ్రంథమైన బైబిల్లో బయలుపర్చారు. అందుకు దేవునికి స్తోత్రం. ఆ శిశువు క్షేమంగా భూమిమీదకి తీసుకొచ్చినది దేవుడేనని ఈ క్రింది లేఖనం ద్వారా తెలుసుకోగలం.

**★ నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి**
**నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవే.**

చదివిన లేఖనంలో ఎంతో అర్థం పరమార్థం దాగున్నదని గ్రహించాలి. ఎందుకంటే ఇంద్రియాలని కాకుండా అంతరింద్రియాలని వ్రాయబడింది గమనించండి! సాధారణంగా మనిషికి ఇంద్రియాలనేవి ఉంటాయనే మనం మన పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. కాని అంతరింద్రియాలుంటాయని బైబిలు స్పష్టీకరిస్తుంది. అంటే దేవుడు మనిషి ఇంద్రియాల విషయాల్లోనే కాకుండా అంతరింద్రియాలను కూడా కలుగజేస్తారని తెలుసుకోవాలి. అలాగే నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవేనని దావీదు కెలా తెలుసు? ఆలోచించాలి! ఆ సంగతి దావీదు తల్లితండ్రులకే తెలియదు కదా! దేవుడు ఎవరికైతే చెప్పాలనుకుంటారో వారికి తప్ప మరెవరికీ చెప్పరు. ఎవరికైతే చెబితే ప్రపంచవ్యాప్తంగా స్థిరపడుతుందో వారినోటనుండే చెప్పిస్తారని బైబిలును చదివి గ్రహిస్తున్న కొలది అర్థమౌతుంది. మనిషిని గర్భంలో నిర్మించిందెవరో లోకానికి దేవుడు తెలియజేయాలనుకున్నారు కాబట్టి దావీదు ద్వారా తెలియజేసారు. ఎందుకంటే దావీదు చరిత్ర సాక్ష్యం గల మహారాజు. చూసారుగా దేవుడు ప్రణాళిక. అలానే మనకు తెలిసిన విషయాలను ఎవరికైనా చేరవేస్తున్నామా లేదా అని మనకై మనం పరిక్షించుకోవాలని మరిచిపోవద్దు. ఎందుకంటే ఎవరికీ తెలియని విషయాన్ని దేవుడు మనకు తెలియజేసారంటే దానిని మనం ప్రపంచానిని తెలియజెప్పాలనే తప్ప మనలో దాచుకోవడానికి కాదని గ్రహించండి.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు చందాదారులకు...!

మీ అమ్మాయి, అబ్బాయిల వివాహ ప్రకటనలు, పెళ్లి రోజు, పుట్టిన రోజుల శుభాకాంక్షలు, ప్రభువునందు నిద్రించిన వారి జ్ఞాపకార్థ రోజు తదితర (30X45 ఎమ్.ఎమ్. సైజ్) ప్రకటనలు

ఉచితం!

చందాదారులు కానివారికి...!
ఒక ప్రకటన కేవలం రూ.100/-లు మాత్రమే
(45 x 45 ఎమ్.ఎమ్.సైజ్‌లో.... )

గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టొచ్చు! సెల్ : 9490266640, 9346960601, 9292006116.









## క్రీస్తు దీవెన పండుగలు

*జనవరి 8 - 10, విశాఖ:* రెవ.డా.పి.జె స్టీఫెన్ పాల్ ముఖ్యప్రసంగీకునిగా క్రీస్తుదీవెన పండుగలు స్థానిక గురజాడ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్ విశాఖవాసులైనా ఆంధ్రా అంతటా టి.వి. పరిచర్య, సువార్తా పరిచర్యలద్వారా సుపరిచితులే! గురజాడ కళాక్షేత్రంలో రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్ తన ప్రసంగంతో అందర్నీ అలరించారని తెలుస్తోంది. యువతను తన వాక్చాతుర్యంతో ఆకట్టుకొన్నారని వినికిడి. ఆయన ప్రసంగాలు స్వయంగా వినాల్సిందేగాని వర్ణించలేం.



కొందరు ఆయన ప్రసంగాన్ని విభేదిస్తుంటారు. ఏదేమైనా రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్ మరియు వారి సంఘస్తులు సభలు జరిగిన చోట ఓ క్రమాన్ని పాటిస్తారు. ఆ క్రమాన్ని అందరూ ఆచరించుట మంచిదన్న అభిప్రాయాలు కొందరు వెలిబుచ్చారు. ఆయన బోధ ఆద్యంతం ఆలకిస్తే ప్రభువులో ఎవరైనా బలపడతారన్నది అనేకుల అభిప్రాయం. గురజాడ కళాక్షేత్రం ఈ మధ్యకాలంలో నిండుగా కన్పడింది ఎన్. జయపాల్ (2008); రెవ.డా.పి.జె. స్టీఫెన్‌పాల్ (2009 &2010) సభల్లో మాత్రమేనన్నది నిర్వివాదాంశమంటున్నారు విశ్వాసులు. రెవ.డా.పి.జె. స్టీఫెన్ పాల్ ప్రసంగాలపై విశ్లేషణలు రాబోవు క్రైస్తవనాడుల్లో పాఠకులు చూడొచ్చు.

# 'స్వేచ్ఛ' సభలు





జనవరి 12-17, విశాఖ : రెవ. డా. ఎం. ఎ. పాల్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ మహా సభలు జనవరి 12 నుండి 17 వరకు గురజాడ కళాక్షేత్రం వేడికగా జరిగాయి. బిషప్ రిటివి సాయంత్రం వాక్యాన్నందించగా బ్రదర్ డేవిడ్ రూప్‌నరైన్ ఉదయం పూట కాపర్లను బలపర్చారని తెలుస్తోంది సభల్లో యేసుక్రీస్తు మాత్రమే హెచ్చింపబడాలన్నది నిర్వాహకులు నినాదం. సాయంత్రం వేళ వాక్యానంతరం స్వస్థతలకై బిషప్ రిటివి ప్రార్థించారు. ఎక్కడ స్వస్థత అవసరమో ఆ ప్రాంతంలో ప్రార్థించే సమయాన చేయి ఉంచాలన్నారు. ముగింపు ప్రార్థనకు ముందే వెళ్లిపోతున్నవారిని రెవ.డా.ఎం.ఎ.పాల్ గద్దిస్తూ ఇదేమైనా సినిమాహాలా? అని ప్రశ్నించారు. ప్రార్థన అయినంత వరకు ఉండాలన్నారు. ఈ విషయంలో స్థానిక కాపర్లు, విశ్వాసులు వివిధ రకాలుగా స్పందించారు. సభలను గూర్చి కన్వీనర్ తాటికొండ సామ్యూల్ (ఎం.ఎ.పాల్ పెద్దల్లుడు) మాట్లాడుతూ సంచలనాత్మకం అన్పించే వివరణ ఇచ్చారు. వివరాలు తదుపరి సంచికలో చదువగలరు.



**ప్రఖ్యాత సువార్త గాయకులు**

**డా॥ తెరపల్లి విజయకుమార్ గారి**

**క్రైస్తవభక్తి గీతాలు**

**మూడున్నర దశాబ్దాల సంగీత సేవలో ఆయన పాడిన క్రైస్తవ పాటలు ఆంధ్రదేశమంతటిలో వేలాదిగా భక్తులను AIR (Visakha), HMV (MADRAS), విశ్వవాణి, సువార్త వాణి, మన్నా FEBA, రేడియో శ్రీలంకల ద్వారా ప్రసారమయి అలరించాయి. ఇప్పుడు సి.డి.ల రూపంలో వాల్యూమ్ 1,2,3లుగా లభిస్తున్నాయి.**

**వివరాలకు:0891-2747932,9912502470**

(విశాఖపట్నం కల్వరి బాప్టిస్టు చర్చిలో మరియు ఫ్లాట్ నెం. హెచ్.-1, ఉమా మహేశ్వరీ గార్డెన్స్, వాల్తేరు, విశాఖ -3లో లభ్యమవుతున్నాయి.)



డా॥ తెరపల్లి విజయ్‌కుమార్, ఫ్లోరెన్స్ స్వర్ణ కుమారి
గాస్పల్ సింగర్స్

**చాకిరేవు**

-ఎడిటర్

చాకిరేవు శీర్షికలో ఇప్పటివరకు ఎడిటర్ వై.కె. రాజు రచనలు చదివారు. ఫిబ్రవరి సంచికలో 'వాస్తవం' కలం పేరున

## పాస్టర్ల ఫెలోషిప్‌ల వలన ఎవరికి లాభం?

❑ ఎప్పటికి మారని పేదసేవకుల బ్రతుకులు! ❑ బలైపోతున్న అమాయక విశ్వాసులు?


మరో బ్రదర్ వ్రాసిన ఫైవాటికి సంబంధించిన వివరణ వస్తుంది. చదవండి! చదివించండి!! మీ అభిప్రాయాలను తెలియజేయండి.

# ప్రభువు పరిచర్యలో లవ్.ఎన్.కేర్



**రెవ.డా. పి.యేసుపాదం**
**ఫౌండర్ & ప్రెసిడెంట్**

_జనవరి 14, పి యం పాలెం, విశాఖ :_ లవ్.ఎన్. కేర్ మినిస్ట్రీస్ అధినేత రెవ. డా.పి. యేసుపాదం డిసెంబరులో క్రిస్మస్ ఆరాధన ఘనంగా జరిపారు. ఆ సందర్భంగా అనేక మందికి చీరలు, ట్రైసైకిళ్లు ఇచ్చారు. కూటమికి హాజరైన వారందరికి దైవాభిషేకం వచ్చి ఆశీర్వాదాలు పొందేట్లు ప్రార్ధనలు చేశారు. అందుకోసం కొంతమంది కాపర్లను ఇటు అటు నిలువబెట్టి వారి మధ్యనుండి అందర్ని రమ్మన్నారు. వచ్చిన వారందరిపై ఆయా కాపర్లందరూ చేతులుంచి ప్రార్ధించారు. ఇదొక కొత్తఒరవడిగా కన్పించిందని అనేకులు భావించారు. అలా అందర్నీ ఆశీర్వదించాలని వేదికపై ప్రసంగిస్తున్న విదేశీభోధకునికి పరిశుద్ధాత్ముడు బయల్పరచారని ఆయనే చెప్పారు. అలాగే జనవరి నెలలో కూడా తమ సంస్థ తరపున బేతనీ చిల్డ్రన్‌షైన్ వేడుకలను ఘనంగా జరిపారు రెవ.డా.పి.యేసుపాదం. ప్రతీయేటా చిల్డ్రన్ ఫెస్టివల్స్ జరిగించుట తమకు వాడుకగా ఉందన్నారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా అనేక మంది వచ్చారని తెలుస్తుంది. ఈ ఫెస్టివల్‌లో క్రైస్తవేతరుల పిల్లలు కూడా ఉత్సాహంగా




పాల్గొన్నారు. 12 తేదీనుండి 15వ తేదీవరకు వచ్చిన పిల్లలందరికి లవ్.ఎన్.కేర్ మినిస్ట్రీవారే తగు విధంగా సదుపాయాలు చేసారు. ఈ కార్యక్రమంలో విశాఖలో ఉన్న మరో పెద్ద మినిస్ట్రీ అధినేతలైన రెవ.డా.యం.దేవదాస్, సరోజినీ దంపతుల పెద్దకోడలైన హెప్సీబా తన టీముతో సహా పాల్గొన్నారు. పిల్లలను నడిపించుటయే గాక తానే స్వయంగా 'హైలెస్సా' పాటకు వేదికపై నర్తించారు. ఏదేమైనా నాడు జరిగిన 'బేతని చిల్డ్రన్ ఫెస్టివల్స్' ను కన్నులారా చేడాల్సిందేగాని పిల్లల ఆటపాటలను, వారి వోమములో కన్పించే సంతోషానందాలను వర్ణింప శక్యంగాదనే అనేకులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.



సేవకుల మధ్య ఆశీర్వాదం




చిల్డ్రన్ ఫెస్టివల్స్ చిత్రం






# రెవ. పిరిడిపాల్ ఆధ్వర్యంలో గజపతినగరం 'పాస్టర్స్ ఫ్యామిలీ ఫెలోషిప్'




***జనవరి 9, గజపతినగరం:*** రెవ.పిరిడిపాల్ ముఖ్యప్రసంగీకునిగా గజపతినగరం పాస్టర్స్ ఫ్యామిలీ ఫెలోషిప్ జరిగింది. రెవ.పిరిడిపాల్ మాట్లాడుతూ సేవకుని సాక్ష్యం ఊరికి చేరిన మొదట్లోనే తెలిసిపోతుందని చెప్పారు, అందువల్ల పాస్టర్లు బహుజాగ్రత్త కలిగి సేవ చేయాలన్నారు, క్రిస్మస్ సందర్భంగా తాను లనేక మంది కాపర్లకు వారి శ్రీమతులకు కూడా నూతన వస్త్రాలు తమ సంస్థ తరుపున ఇచ్చారని చెప్పారు. తమ సంస్థతరుపున తాను అనేక ఫెలోషిప్‌లను ఐక్యం చేస్తూ అందరకీ తగు విధంగా సహాయసహకారాలు అందిస్తానన్నారు. విదేశీయులు చేస్తున్న సహాయం అందరికీ సక్రమంగా అందేల్లు చేయాలన్నదే తన ఉద్దేశమన్నారు, తాను కూడా పేదలకు సహకరించుటకే వస్తుంటారని చెప్పారు, తాను కూడా అతిచిన్న స్థితినుండి ఈ పరిస్థితికి దేవుని వలన ఎదిగానని వినమ్రంగా చెప్పారు. సేవలో తనభార్య కూడా ఎంతో సహకరిస్తుంటారని చెప్పారు, సేవకులు కూడా ఎక్కడికెళ్ళినా తమ వెంట తమ భార్యలను తీసుకెళ్ళుట ఉత్తమమని హితవు చెప్పారు, యేసు కూడా ఇద్దరిద్దరుగా వెళ్లాలని తన శిష్యులకు అజ్ఞాపించినట్లు బైబిల్లో చూడగలమన్నారు లోకంలోగల మనుష్యులందరూ దేవుని పిల్లలేయని గుర్తుచేసారు అందుకే తమ మినిస్ట్రీ తరపున అక్కరగల వారందరికీ సహకారం చేస్తుంటామన్యారు. అందుకు సాదృశ్యంగా తాటిపూడి రిజర్వాయరు ఆవలగలవారికి 3బోట్లు, వలలను తయ మినిస్ట్రీలో భాగమైన 'స్తోత్రంయేసు' ద్వారా అందిచామన్నారు. ఆ ప్రాంతం వారికి ఉదయం, సాయంత్రం ఒకసారి మాత్రమే ప్రభుత్వం బోటు ఏర్పాటు చేసిందన్నారు, మధ్యలో వారిలో ఎవరికైనా ఏమైనా అయితే రిజర్వాయరు దాటి టౌను వచ్చుటకు అవకాశం లేదన్నారు అందుకే తాము 3 బోట్లు వారికి ఇచ్చామని, వాటిద్వారా వారు ఎప్పుడైనా టౌను వచ్చి వెళ్ళేందుకు సదుపాయం కలుగజేసినట్లైందని చెప్పారు తద్వారా వారందరూ ఎంతో సంతోషించారన్నారు రాబోవు రోజుల్లో పరిచర్య మరింత విస్తరించాలని ఉందన్నారు. అందుకోసం అందరూ తమవంతుగా ప్రార్ధనా సహకారాలు అందించాలని తెలిపారు రెవ.పిరిడిపాల్ అందరికి సహకరిస్తూ బలపరుస్తున్ననూ ఆయనా, ఆయన కుటుంబం మాత్రం అట్టి ఆధిక్యతను



తమ జీవన విధానంలో ఎట్టి పరిస్థితులలోను కన్పరచరన్న సాక్ష్యం చెప్పేవారు చాలా మందే ఉన్నారు చూడాలి మరి! రాబోవు కాలంలో రెవ.పిరిడిపాల్ తమ మినిస్ట్రీ సేవలను ఎంతగా విస్తరిస్తూ ఇంకెందర్ని ఆదరిస్తారో అట్టివారి కోసం వారి పరిచర్యలకోసం ప్రార్ధించాల్సిన అవసరత ఎంతైనా ఉందన్న వారే ఎక్కువ. తాను బలపరస్తున్న అనేక <u>పాస్టర్ల ఫెలోషిప్‌లో గజపతినగరం మండలం ఫెలోషిప్‌ను</u> చేర్చుకొన్నందుకు ఆ ఫెలోషిప్ అధ్యక్షుడైన పాస్టర్ ఎల్. మధుసూదన్ రెవ.పిరిగిపాల్‌కు కృతజ్ఞతలు చెప్పారు తర్వాత కాపర్లు వారి <u>వారి అర్హతలు రెవ. పిరిడిపాల్‌కు</u> తెలిపారు.













| | | | | | |
|---|---|---|---|---|---|
| పాస్టర్ మాదం బాస్కర్ కడప | సిస్టర్ పద్మావతి (హెచ్.ఎం.) నక్కపల్లి | రెవ.బి.ఎస్.ప్రకాశ్ గాస్పల్‌సింగర్, విశాఖ | రెవ.వి.స్టీవెన్ విశాఖ | బ్రదర్ సైమన్ డానీ విశాఖ | బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ళ చీపురుపల్లి |

తమ రచనలతో క్రైస్తవనాడు ద్వారా ఇప్పటివరకు అశేష పాఠకులను
బలపర్చిన వీరికి
మా కృతజ్ఞతపూర్వక అభినందనలు.
ఎప్పటివలె తమ రచనలతో సహకరించాలని ఆశిస్తూ వీరికి
**నూతన సంవత్సరశుభాకాంక్షలు** తెలుపుతూ.. - క్రైస్తవనాడు ఫ్యామిలీ





బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

# 'దేవుని జ్ఞానం'

-వైకెయార్



**★ ఆయన జ్ఞానమును శోధించుట అసాధ్యము.**

**★ యెహోవాయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు, వివేచనయు ఆయన నోటనుండి (వాక్కు) వచ్చును. ఆయన యదార్థవంతులను వర్థిల్లజేయును.**

దేవుని తెలుసుకోవాలంటే మానవ జ్ఞానం సరిపోదు. కాబట్టి దేవుని తెలుసుకొనుట ఎలా? అన్న సందేహాన్ని దైవ గ్రంధమైన బైబిలు మనకు తీరుస్తుందనుట నిర్వివాదాంశం

**★ మీలో ఎవనికైననూ జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను,అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను.**

అట్టి విధంగా మనం పొందిన జ్ఞానమే ప్రభువైన యేసుక్రీస్తు అనగా వాక్యము. యేసుక్రీస్తును (వాక్యము) మనము కలిగియుంటే మనకేవిధమైన ఆటంకములు కలుగవు. మనమనుకున్నవన్నీ చేయించు శక్తిమంతులే ప్రభువైన యేసుక్రీస్తు. ఆయనచే పిలువబడిన వారమై క్రైస్తవులమైనాము.

**★ పిలువబడినవారికే క్రీస్తు దేవుని శక్తియును దేవుని జ్ఞానమునైయున్నాడు.**

పై మాట క్రైస్తవులందరి జీవితాలలో కనబడుతూ సాక్ష్యమివ్వాలి. క్రైస్తవులందరూ మారుమనస్సు పొందక ముందున్న జీవితాన్ని ఇప్పటి జీవితానికి బేరీజు వేసి చూసుకుంటే ఎంతో మార్పు సుస్పష్టంగా కనుబడాలి. అలా కనబడని జీవిత సాక్ష్యం గల వారుంటే వారు క్రైస్తవులే కారు. చెప్పుకొనుటకు మాత్రమే క్రీస్తువారు కానీ క్రియలులేనివారు.

**★ నా మార్గముల ననుసరించువారు ధన్యులు. ఉపదేశమును నిరాకరింపక దాని నవలంభించి 'జ్ఞానులై' యుండుడి.**

**★ యెహోవా తన నీతినిబట్టి <u>'సంతోషముగలవాడై'</u> <u>'ఉపదేశక్రమమొకటి'</u> ఘనపరచి గొప్పచేసెను.**

కాబట్టి పై లేఖనం ప్రకారం ఉపదేశక్రమాన్ని బాగుగా ఎరుగుటకు ప్రయత్నించి, దైవ చిత్తాన్ని ఎరిగి ఉపదేశించాలి. అట్టివారికే ఎవరూ ఎదురు నిల్వలేరని మనకు ప్రభువే లూకా సువార్తలో వాగ్దానం చేసినట్లు కనబడ్తుంది. ఆలాగున ఎరుగని వారు దేవుని మనస్సును బైబిల్లో చూడలేరు. దేవుని మనస్సు మనం ఎరుగుటకు ఈ లోక జ్ఞానం సరిపోదు. ఈ లోకజ్ఞానాన్ని వెంటాడు వారికి దేవుడే తన జ్ఞానాన్ని మరుగుచేస్తాడని గ్రహించాలి. అందుకు ఆధారమే ఈ క్రింది వాక్యం....

**★ నీవు వారి హృదయమునకు జ్ఞానము మరుగుచేసితివి. కావున నీవు వారిని హెచ్చింపవు.**

దేవుడే మరుగుచేయుటవల్ల మనుష్యుల జ్ఞానం దేవుని అర్థంచేసుకొనుటకు సరిపోవుటలేదని గ్రహించుట ఉత్తమం. అందువల్ల ఆయనను మనం వేడుకొంటే ఆయనే మనకు తగు సహాయం దయచేయును. మనం ఏమి వివరించినను ప్రతి వివరణకు బైబిల్లో లేఖనాధారం ఉండాలి. అటువంటి వివేచన మనం కలిగి ఉండాలి. మన సొంతమాటలు వాక్చాతుర్యాలు పనికిరావు.

**★ వాక్చాతుర్యము గలవారి పలుకును ఆయన నిరర్థకము చేయును. పెద్దలను బుద్ధిలేని వారినిగా చేయును.**

**★ భూజనుల అధిపతుల వివేచనను ఆయన నిరర్థకపరచును.**

ప్రియులారా! పైన చదివిన వాక్యాలు గ్రహించారని తలుస్తాను. వాక్చాతుర్యం గలవారెందరో తరువాత కాలంలో భంగపడినట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. కాబట్టి మనం దైవచిత్తానుసారమైన జ్ఞానాన్ని తెలుసుకొని జీవిస్తూ బోధించుటే మనకి ఆశీర్వాదం. దేవుని ఎరుగుటకు మనం తగు జ్ఞానాన్ని దేవున్నే అడగాలని మొదట్లోనే మీరు చదివిన లేఖనం చెబుతుంది.

ఆ లేఖనం ద్వారా దేవుడు మనకిచ్చిన వాగ్దానాన్ని బట్టి దేవుని జ్ఞానాన్ని అనగా యేసుక్రీస్తును మనం పొందుటకు అవకాశం ఉంది. ప్రభువే మనకు తోడై ఉంటే బైబిలు క్షుణ్ణంగా అర్థమవుతుంది. ఎందుకంటే ప్రభువే ఆత్మ గనుక. లోకజ్ఞానమెట్టిదో, దేవుడు మనకు అనుగ్రహించుజ్ఞానం ఎట్టిదో బైబిలునందే చూద్దాం.

**★ సత్యమునకు (వాక్యానికి) విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానమువంటిదియునైయున్నది.**

**★ అయితే పైనుండి వచ్చు జ్ఞానము మొట్టమొదటి పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది. నీతి ఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును.**

ఇంతగా దేవుడు మనకు లేఖనాల ద్వారా తన్ను తాను బయలుపరచుకొనుచుండగా గ్రహింపనివారు మనం క్రైస్తవులమనిపించు కొనదగునా? ఆలోచించండి! దేవుని జ్ఞానమైన క్రీస్తును మనం కలిగి ఉండాలి. ఆయన ద్వారా లేఖనాలను గ్రహిస్తూ లోకానికి సమాధానం ప్రకటింపవలసిన బాధ్యత గల వారము మనమే సుమా! ఆ విధంగా సమాధానాన్ని లోకానికి అనగా క్రీస్తునెరుగని వారికి ప్రకటిస్తే ఆ సమాధానం మనం ప్రకటించుచుండగా అదే సమయంలో మనకు దేవుడు తన జ్ఞానాన్ని విత్తుతానని వాగ్దానం చేసినట్లు పై లేఖనం చెప్తుంది. మన నీతికి తగిన "ఫలాన్ని" దయచేస్తానన్న దేవుని లేఖనం గ్రహించుకుందాం!

అట్టి "ఫలాన్ని" పొందుటకే మనం దేవునిచే ఆకర్షింపబడి క్రీస్తువారమైనాము. మరనేకులను క్రీస్తువారుగా మార్చుటకు సాధానాలుగా దేవుడు మనందరిని వాడుకొనుటకు ఇష్టపడుటే మనకెంతో భాగ్యం! కాదంటారా? ఆలోచించండి. అంతకుమించిన భాగ్యం ఇంకోటి లేదని నాకన్పిస్తుంది. ఎందుకంటే క్రైస్తవులైన వారు క్రీస్తు వారని, క్రీస్తు దేవుని వారని బైబిలు భరోసా ఇస్తుంది.


'సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు' (కీర్తన 133:1)

దీ విజయనగరం నేషనల్ ప్రేయర్ నెట్‌వర్క్ వారి

ONE DAY PASTOR'S MEETING

ఒక్కరోజు సేవకుల సదస్సు

<u>ప్రసంగీకులు :</u>

బ్రదర్ ఎం. ప్యాట్రిక్ జాషువా గారు

రెవ. జి. సుబ్బరామ్ గారు

పాస్టర్ ఒనెసిస్ గారు

పాస్టర్ ఎస్. యోహాన్‌కుమార్ గారు

<u>తేది</u>

28 జనవరి 2010

(గురువారం)

<u>సమయం</u>

ఉ॥ 9గం॥ల నుండి

<u>స్థలం</u>

సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చి, విజయనగరం.



<u>కన్వీనర్</u>

రెవ.పిరిడి పాల్ గారు

పి.ఎల్.జె.ఎఫ్ చర్చి

విజయనగరం

ఆల్ పాస్టర్స్ ఫెలోషిప్ విజయనగరం

వారి సహకారంతో....






RNI APTEL / 2006 / 17980



The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

St. Luke's School of Nursing Estd.1988
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)
Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A Pass in (10+2/ Inter / V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)



St. Luke's College of Nursing (female)
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

Smt. Vijaya Luke College of Nursing male & female
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)
Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2/ Inter (with Physics, Chemistry and Biology as optional subjects) or Inter Vocational Nursing with 45% in (PCBE)
Age : 17-35 years

St. Luke's MPHW (F) Training Center
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.Hyd.)
Course offered: MPHW (F)
Duration : 18 Months
Eligibility : A pass in 10th Class
Age : 17-35 years (candidate should be medically fit)

Practical training at all Govt. and Corporate Hospitals at Visakhapatnam

At The Lab Students engrossed in practical training



Years of Nursing Excellence 1988 20 2008
Lukes
GOD'S OWN PEOPLE



St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-2565364, Fax: 0891-6616414,
Cell: 99483 41499, 99483 41496
web: stlukes.ac.in Email: preethumluke@hotmail.com

Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com


నూతన సంవత్సర శుభాకాంక్షలతో....
Happy New Year
SUBHAVAARTHA TELEVISION & GOD
ఛానళ్లు ఇప్పుడు
Airtel DIGITAL TV లో...
మరియు 11 తెలుగు ఛానళ్లు
G.K. ELECTRONICS
BESIDE B.V.K. COLLEGE,
VISAKHAPATNAM
9849215132, 0891-2559508
Just Rs. 2590/-Only
(ONE YEAR)
INSTALLATION FREE

# నాయకులకే ప్రవచనాలు చెప్పిన బ్రదర్ హ్యారీగోమ్స్

*జనవరి 5, క్యూయంబి చర్చి, విశాఖ :* 2010 ఫిబ్రవరిలో జరగనున్న సభల విషయమై విశాఖ క్రైస్తవ నాయకులతో బ్రదర్ హ్యారీగోమ్స్ (చెన్నై) గెట్‌టుగెదర్ స్థానిక క్యూయంబి చర్చిలో ఏర్పాటు చేసారు. విశాఖలో ప్రముఖ నాయకులు అపొ. యనమల ఐజక్ వేదికనలంకరించారు. రెవ.డా. యం.ఎ.పాల్, రెవ.డా. దేవదాస్ సరోజిని దంపతులు, రెవ.డా.వేన్ జోసఫ్, పాస్టర్ యం.మోహనరావు, డా.లూక్, విశాఖ సెంట్రల్ కమిటీ సెక్రటరీ విన్సెంట్ జకర్యా మరియు రెవ.జార్జిబాబు, బ్రదర్ తాజుద్దీన్ మసీహా తదితరులు పాల్గొన్నారు. కాపర్లను బలపర్చు మాటలను చెప్తూ కొందరి నాయకులకు రాబోవు కాలంలో ఏం చేస్తారోనన్న ప్రవచనాలు బ్రదర్ హ్యారీ గోమ్స్ చెప్పారు. వాటి నెరవేర్పు వేచి చూడాల్సిందే!



ప్రసంగిస్తున్న బ్రదర్ హ్యారీ గోమ్స్ వేదికపై అపొ.యనమల ఐజక్



రెవ.డా. దేవదాస్ సరోజిని దంపతులు



ప్రవచనాలు పొందుతున్న రెవ.డా. ఎం.ఎ.పాల్,



ప్రవచనాలు పొందుతున్న డా.లూక్ (మోకాళ్లపై) పాస్టర్ ఎం. మోహనరావు, రెవ.జార్జిబాబు, రెవ. విన్సెంట్ జకర్యా

2010 జనవరి 15న క్రైస్తవనాడు కెమేరాకు చిక్కిన సూర్య గ్రహణ దృశ్యాలు....ఇంత సుధీర్ఘ గ్రహణం మరలా చూడాలంటే 1000 సంవత్సరాల ఆగాల్సిందేనట!









# బేతేలు అసెంబ్లీ నూతన సంవత్సర వేడుక

*జనవరి 1, పి.యం.పాలెం :* బేతేలు అసెంబ్లీ చర్చిలో నూతన సంవత్సర ప్రవేశ సందర్భంగా ఆరాధన, అనంతరం ప్రేమవిందు ఏర్పాటు చేసారు. సంఘస్థులు మరియు పరిసర ప్రాంతీయులు పాల్గొన్నారు. కాపరి బ్రదర్ గండి సామ్యూల్ జాన్ వాక్యమందించారు. నూతన సంవత్సర వాగ్దానం కార్డులు అందరికి అందించారు. ఈ సంవత్సరంలో కూడా సేవ తమ సంఘం తరుపున బలంగా చేయాలని తీర్మాణం చేసుకున్నారు. సంఘ కాపరి కుమారులు స్టీఫెను, తిమోథి, అబ్రహాములు, సంఘసీనియర్ సభ్యులైన డాక్టర్ దంపతులు, ప్రభాకర్‌రాజు, వెంకట్రావు తదితరులు కుటుంబాలతో పాల్గొన్నారు. మన క్రైస్తవనాడు ఎడిటర్ ఫ్యామిలీ కూడా ఆరాధనలో పాల్గొన్నవారిలో ఉన్నారు.



సంఘనాయకులు బ్రదర్ గండి సామ్యూల్ జాన్, సిస్టర్ మేరీ గ్రేస్ దంపతులు




ఆరాధనలో విశ్వాసులు

క్రైస్తవనాడు పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
–బేతేలు అసెంబ్లి,పి.యం.పాలెం, విశాఖ



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*